నకిరేకల్ జడ్పీహెచ్ఎస్‌కు రూ.10 లక్షలు మంజూరు చేస్తా

నకిరేకల్ జడ్పీహెచ్ఎస్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఫిబ్రవరి 6 : నకిరేకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఉదయం ప్రార్థన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. క్రమశిక్షణతో కష్టపడి చదివే బాధ్యత విద్యార్థులపైనే ఉందని, పాఠశాలలో ఏ విధమైనా సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదేనన్నారు. పాఠశాలకు మరో పీఈటీని నియమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గడ్డం స్వామి, గాజుల సుకన్య, హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మీటర్ రీడింగ్ కార్మికుల వినతి

కట్టంగూర్ : 20 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని మీటర్ రీడింగ్ కార్మికులు ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని మంగళవారం నకిరేకల్‌లో కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వం ప్రకటించిన గృహజ్యోతితో పని భారం పెరుగుతుందని, తక్కువ సమసయంలో రేషన్, ఆధార్ కార్డులతో పాటు ఫోన్ నంబర్ నమోదు చేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. నెల వారి పనిదినాలు కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కార్మికులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తిరుపతి, రవి, సైదులు, వీరేశ్, రాములు, అలీ, నరేశ్, కోనేటి శ్రీను, నవీన్‌కుమార్, రాంబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే బాలూనాయక్
- కస్తూర్బా పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



కస్తూర్బా పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట, ఫిబ్రవరి 6 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తున్నదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో రూ.85 నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, సైన్స్ ప్రయోగశాల గది నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కస్తూర్బా పాఠశాలను అప్‌గ్రేడ్ చేసేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాలకు కొత్తగా రంగులు వేయాల్సిందిగా సూచించారు. చిత్రీయాల పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి కస్తూర్బా పాఠశాలకు ఐదు కంప్యూటర్లను అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీచందునాయక్, జడ్పీటీసీ బుజ్జిలచ్చిరాంనాయక్, తాసీల్దార్ రాములు, ఎంఈఓ సామ్యనాయక్, ఎంపీటీసీ మల్లయ్య, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, ముక్కమల వెంకటయ్యగౌడ్, కోఆప్షన్ సభ్యుడు సాధిక్, డీఈఓ శైలజ, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, ఎస్ఓ కవిత, కిన్నెర హరికృష్ణ, కేతావత్ రమేశ్‌నాయక్, బాబురాంనాయక్,భరత్‌కుమార్, అంజయ్య, బాలోజి, వంశీ, ఏఈ లష్కర్ పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని కస్తూర్బా ఉపాధ్యాయులు వినతి

తమను రెగ్యులర్ చేయాలని మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో కవిత, జ్యోతి, లలిత తదితరులున్నారు.

చెరువు మట్టి అక్రమంగా తరలింపు

పొలంలో డంపింగ్ చేసిన చెర్వు మట్టి

దామరచర్ల, ఫిబ్రవరి 6: మండలంలోని వాచ్యతండా సమీపంలోని భైరవాన్ చెర్వు నుంచి కొందరు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. చెరువులో నీళ్లు లేక ఎండిపోవడంతో రాత్రిపూట జేసీబీ సాయంతో ట్రాక్టర్లపై పక్కనే డంప్‌లుగా ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఇష్టారాజ్యంగా మట్టిని తోడి గుంతలమయంగా మార్చడం వల్ల చెరువు నిండితే పశువులు, మనుషులకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా అవసరమైనప్పుడు మట్టి పొలాలకు తోలుకునే అవకాశం లేకుండా పోతుందని తండావాసులు తెలుపుతున్నారు.

మట్టిని తరలిస్తే చర్యలు

వాచ్యాతండా చెరువు నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఫిర్యాదులు అందాయి.ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులో తవ్వకాలు జరిపి మట్టిని తరలించడం నిలిపివేయాలి. లేకుంటే చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఆర్డీఓ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాం.

– జనార్దన్, ఇరిగేషన్ డీఈ

ప్రాధాన్యతను బట్టి ఆర్థిక సంఘం నిధులు

- జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 6 : జిల్లా పరిషత్ నిధులు ప్రాధాన్యతను బట్టి ఆర్థిక సంఘం నిధులు కేటాయించనున్నట్లు జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి తెలిపారు. సబ్‌కా యోజన్–సబ్‌కా వికాస్ 2024–25 కింద 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపుపై మంగళవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం నిధుల్లో 30శాతం శానిటేషన్, 40 శాతం డ్రింకింగ్ వాటర్, 30శాతం అన్‌టైడ్‌కు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా 15వ ఆర్థిక సంఘం నిధులు ఏ విధంగా పనులు ఆన్‌లైన్ చేయాలో అనే దానిపై వర్క్‌షాప్ నిర్వహించారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగిపెద్దులు, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

12న ఆల్బెండోజోల్ మాత్రల పంపిణీ

- మండల వైద్యాధికారి మోహీద్

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 6 : మండలంలో ని ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 46 గ్రామపంచాయతీల్లో నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండోజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు మండల వైద్యాధికారి మోహీద్ తెలిపారు. ఆలగడప ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేండ్ల లోపు పిల్లలకు సగం మాత్ర ,అపై 19 ఏండ్ల వయసున్న వారికి ఒక మాత్ర వేయించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 13న చిన్నారులకు విటమన్–ఏ మాత్రలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి , ఫిబ్రవరి 6 : ఈనెల 11న నల్లగొండ పాతబస్తీ హనుమాన్ ఆలయంలో అభయంజనేయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకుడు బండారు ప్రసాద్ మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రులు నితిన్‌గట్కరీ, కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, హాజరవుతునన్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ

బీసీ విద్యుత్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

బీసీ విద్యుత్ ఉద్యోగుల క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న డీఎస్పీ వెంకటగిరి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 6: బీసీ విద్యుత్ ఉద్యోగుల క్యాలెండర్, డైరీని పట్టణంలో కార్యాలయంలో డీఎస్పీ వెంకటగిరి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు.

కార్యక్రమంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు మారం శ్రీనివాస్, నాయకులు చేగొండి మురళీయాదవ్, దాసరాజు జయరాజు, నాగభూషణం, సుధాకర్ పాల్గొన్నారు.



సతీశ్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న యుగేందర్‌గౌడ్

బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా సతీశ్ గౌడ్

దేవరకొండరూరల్, ఫిబ్రవరి 6 : మండలంలోని కొమ్మేపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి సతీశ్‌గౌడ్ బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర చైర్మన్, రాచాల యుగేందర్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీశ్ గౌడ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ రికార్డుల పరిశీలన

మునుగోడు, ఫిబ్రవరి 6 : మండలం కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ నల్లగొండ ఇన్‌చార్జి డీఎల్‌పీఓ పర్వేజ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ సుమలత, కార్యదర్శి వెంకటేశ్వర్లు సిబ్బంది ఉన్నారు.

విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేయాలని వినతి

దామరచర్ల, ఫిబ్రవరి 6: ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో వరుసగా జరుగుతున్న విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ హరిచందనకు వినతిపత్రం అందజేశారు. భువనగిరి గురుకులంలో ఆత్మహత్య చేసుకున్న బాలికల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు పగిడి జీడయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్, నాయకులు మురళీ యాదవ్, నాగభూష ణాచారి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నరేశ్, గోపాల్ ఉన్నారు.

యూట్యూబ్ సింగర్‌కు సన్మానం

దేవరకొండ(చందంపేట), ఫిబ్రవరి 6 : యూట్యూబ్ సింగర్ రామును మంగళవారం దేవరకొండ ఎస్‌బీఐ శాఖకార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ మాట్లాడుతూ గాయకుడిగా రాము మున్ముందు మ ంచి అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏజీఎం సన్యాసిరాజు, ప్రశాంత్, రామాంజనేయులు, గోపాల్, శ్రీనయ్య, వెంకట్ పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్‌టీఎస్ మండలాధ్యక్షుడిగా విజయ్

త్రిపురారం, ఫిబ్రవరి 6: ఎమ్మార్పీఎస్‌టీఎస్ మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన వంగాల విజయ్ మంగళవారం ఎన్నికయ్యారు. ఈమేరకు మండల కేంద్రంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గన్నెపాక లక్ష్మణ్ మాదిగ విజయ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మేదరి నాగరాజు, పడిశెల వెంకన్న, పొదుగంటి రవి, వింజమూరి కరుణాకర్ ఉన్నారు.

విజయ్‌కు నియామకపత్రం అందజేస్తున్న లక్ష్మణ్

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఆకాంక్ష ప్రధానోపాధ్యాయుల మోదాల రవీందర్

హాలియా, పిబ్రవర 21: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు హాలియా ఆకాంక్ష పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మోదాల రవీందర్ మంగళవారం తెలిపారు. ఇటీవల నల్లగొండలో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో కె.నిఖిల మొదటిస్థానం, 400 మీటర్ల పందెంలో ఎం.పవన్ ప్రథమ స్థానం సాధించారు. జిల్లా స్థాయిలో వారు ప్రతిభ కనబర్చడంతో ఈ నెల 9,10 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటీ ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయుడు కరీం విద్యార్థులను అభినందించారు.

స్టడీ మెటిరీయల్ అందజేత

నాంపల్లి: బుక్స్ పంపిణీ చేస్తున్న తాసీల్దార్ దేవ్‌సింగ్

నాంపల్లి, ఫిబ్రవరి 6 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్ష పుస్తకాలను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, ఊరిపక్క వెంకటయ్య, సంజీవరావు, దామెరచారి. కృష్ణయ్య, వెంకటయ్య, నారాయణ, విఠల్, కుమార్,సతీశ్, గిరి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..

గుర్రంపోడ్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్ సబ్జెక్ట్ లాస్ట్ మీనిట్ రివిజన్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు, ప్రిన్సిపాల్ అపర్ణ, ఉపాధ్యాయులు సీతరామరాజు, శ్రీనివాస్, ఏడుకొండల్, రవీందర్, లింగస్వామి, కరుణాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు

కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణ.. వ్యక్తి మృతి

రమేశ్ (ఫైల్)

నందికొండ, ఫిబ్రవరి 6 : కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఘర్షణలో వ్యక్తి మృతి చెందాడు. విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పైలాన్‌కాలనీకి చెందిన సామల్ల రమేశ్ (47) మద్యానికి బానిసై తరచూ కుటుంబ సభ్యులతో గొడవపడేవాడు. ఈ క్రమంలో మంగళవారం కూడా మద్యం మత్తులో తల్లి బాలమణితో గొడవపడి తల్లిని కొడుతున్నాడు. గమనించిన కూతురు సుశీల తమ్ముడిని ఆపే క్రమంలో రాడుతో తలపై బాదింది. దాంతో తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సీఐ బీసన్న సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక కమలా నెహ్రూ ఏరియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అనారోగ్యంతో వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

- భర్త మృతి, భార్య పరిస్థితి విషమం

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 6: అనారోగ్యంతో వృద్ధ దంపతులు ఆత్మహత్యకు యత్నించగా భర్త మృతి చెందగా, భార్య పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మల్లెబోయిన లింగయ్య(82), పెంటమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, కుమార్తెలు. ఓ కుమారుడు కొన్ని రోజులు క్రితం మృతి చెందాడు. మిగిలిన కుమారుడు గ్రామంలోనే వేరే నివాసం ఉంటున్నారు. కొన్నాళ్లుగా లింగయ్య, పెంటమ్మ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి 9 గంటల సమయంలో దంపతులిద్దరూ ఇంట్లో పురుగుల మందు తాగి విగత జీవులుగా పడి ఉన్నారు. స్థానికులు గమనించి వెంటనే నల్లగొండ దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే లింగయ్య మృతి చెందాడు. పెంటమ్మ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కుమార్తె మంగాపద్మ అనారోగ్యం తల్లిదండ్రులు ఆత్మహత్యకు యత్నించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లక్ష్మీ నారాయణ స్వామి మహా యజ్ఞం

యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

కట్టంగూర్, ఫిబ్రవరి 6 : మండల కేంద్రంలోని లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారి16వ ఏకాదశిమహా యజ్ఞం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు రామడుగు అశ్విన్ కార్తీక్ శర్మ, కౌలక్ రోహిత్ ఆధ్వర్యంలో యెగాక్రతువును జరిపించారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి వారి మూల విరాట్‌తో పాటు ఉత్సవ విగ్రహాలు, కనకదుర్గ అమ్మవారు, శ్రీచక్రం, శివలింగాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, యజ్ఞం చేశారు. కార్యక్రమంలో ఇల్లెందుల మున్నెమ్మ, బండారు నాగమ్మ, కొత్త శోభ, గుండు స్వరూప, పోగుల పూలమ్మ, పారిజాత, పాదని, సైదులు, ఆలయ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, మీలా రఘుగుప్త, కోమటి భాస్కర్, అరుణ్, స్వరాజ్యం, సైదమ్మ, రాధిక పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

శాలిగౌరారం, ఫిబ్రవరి 6: శాలిగౌరారంలో ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందిన జోగు మల్లయ్య కుటుంబానికి గ్రామంలోని శివమాలధారులు రూ.33వేలు సేకరించారు. నగదును మృతుడి భార్య, కుమారుడికి మంగళవారం అందజేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Sheelam Rajitha, W/o: Kumaraswamy, Age: 27 years, Occ: House hold, R/o: H.No. 7-6-4, Keshavapuram, Venkatadri Nagar, Jammikunta mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 3 (Three days) days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All that the open plot bearing number 11, in survey numbers 794ఆ1/2, 794ఇ/2/2, 794/ఆ/1/1, 794/ఆ/1 & 794/ఇ/2/1/2, admeasuring an extent of 315.06 Square yards or 263.42 Square meters, Block No. 17, within the boundaries bounded on:

North: Plot No. 10
South: 40' wide Road
East: Agril Land of A. Satyanarayana
West: 40' wide Road

Is situated at Alair town and mandal, Yadadri-Bhongir dist

Date: 06-02-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Dist: Karimnagar. Cell No. 94403 69866

నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు : డీఎస్పీ

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 6: వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణిస్తే చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వెంకటగిరి అన్నారు. మండలంలోని టోల్‌ప్లాజా వద్ద మంగళవారం రాత్రి నంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణిస్తున్న పది వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ

ధాన్యం దొంగలకు రిమాండ్

కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ బీసన్న

నందికొండ, ఫిబ్రవరి 6 : రైస్ మిల్ దగ్గర ఆరబోసిన ధాన్యాన్ని ఎత్తుకెళ్లిన దొంగలను మంగళవారం పోలీసులు రిమాండ్‌కు తరలించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సీఐ బీసన్న కేసు వివరాలు వెల్లడించారు. పెద్దవూర మండలంలో అమ్మ రైస్ మిల్లు వద్ద ఆరబోసిన వడ్లను 4న ఎవరో దొంగలించినట్లు సెక్యూరిటీ గార్డు గమనించి యజమాని రామాంజి రెడ్డికి తెలిపారు. దాంతో ఆయన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు రైస్‌మిల్లు వద్ద వదలిపోయి న ఆటోను గుర్తించి విచారణ చేపట్టగా ఆటో యజమాని జీవన్‌ను విచారించారు. తన వద్ద హాలియా మండలం చల్మారెడ్డిగూడేనికి చెందిన శ్రీకాంత్ ఆటోను తీసుకొని నడుపుకుంటున్నట్లు తెలిపారు. శ్రీకాంత్‌ను పోలీసులు విచారించగా తాను నిడమనూరు మండలం నర్సింహులగూడేనికి చెందిన మహేశ్‌తో కలిసి ధాన్యం దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. కేసు నమోదు చేసిన రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

చోరీ కేసులో నిందితుడికి..

నందికొండ : చోరీ కేసులో నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ బీసన్న తెలిపిన వివరాల ప్రకారం..పెద్దవూర మండలం గరినేకుంటకు చెందిన లావణ్య ఇంట్లో రూ. లక్ష నగదు, ఆరు తులాల బంగారు ఆభరణాలు చోరీ గురైనట్లు 2023 ఆగస్టు 29న పెద్దవూర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పెద్దవూర ఎస్ఐ రమేశ్ ఈ నెల 6న పెద్దవూర, నాగార్జునసాగర్ వై జంక్షన్ వద్ద తనిఖీ చేపడుతుండగా అనుముల గ్రామానికి చెందిన కూరాకుల మల్లయ్య అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో లావణ్యకు కిరాణం దుకాణానికి సామన్లకు పోయేవాడినని, అదే సమయంలో బీరువాలో దాచుకునే నగదు, బంగారం చూసి దొంగిలించాడు. నిందితుడి వద్ద నగదు, ఆభరణాలు పోలీసులు రికవరీ చేశారు. కేసు నమోదు చేసిన నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

తెలుగు సాహిత్య మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ

సాహిత్య మహాసభల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీన్ అంజిరెడ్డి

రామగిరి, ఫిబ్రవరి 6 : హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 15 నుంచి 17 వరకు జరిగే తెలుగు సాహిత్య మహాసభల పోస్టర్‌ను మంగళవారం ఎంజీయూలో ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్ విభాగం డీన్ అంజిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో తెలుగు సాహిత్య మార్పులపై సంభాషణ ఉంటుందని ఆ విభాగం వారు అందరు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ, గంగాధర నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలి

- జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 6: దేశంలో జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను 27 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈనెల 8,9 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే బీసీల మహాధర్నాకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీకి బయల్దేరారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ వెంటనే బీసీ క్రిమీలేయర్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీలు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో తాటికొండ విక్రమ్, కుల్కచర్ల శ్రీనివాస్, కనకాల శ్యామ్, మహేశ్, శ్యామల, మధు, మాధవి, తార, భాస్కర్, అశోక్, శివ ఉన్నారు.

ఢిల్లీకి బయల్దేరుతున్న బీసీ సంఘం నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫై